بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ        نحمدہٗ ونصلی علیٰ رسولہ الکریم        وعلیٰ عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 02.12.2016 (Telugu)**

**పేరు వ్రాయకుండా, తమ పరిచయం చేయకుండానే ఫిర్యాదు చేసేవారందరు ఇది ఖుర్ఆన్ ఆదేశమునకు విరుద్ధమని గుర్తుంచుకోవలెను. ఒకరి ఫిర్యాదుపై అల్లాహ్ తఆలా తెలిపిన పద్ధతి ప్రకారము నిర్ణయము తీసుకోబడును. అన్నివిధాలా న్యాయబద్ధంగా అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు సున్నత్ ప్రకారము నిర్ణయము తీసుకొనుటకు వర్తమాన ఖలీఫా ద్వారా నిర్ణయము తీసుకొనుటకు నియమించబడిన వారందరిని అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 02.12.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

పదవిదారులకు వ్యతిరేకంగా లేదా పదవిలో లేని వారి గురించి కూడ వీరు అట్లా ఇట్లా యున్నారు, ఫలానా వ్యక్తి ఫలానా నేరము చేసినాడు, ఫలానా వ్యక్తి ఇస్లాం శాసనమునకు విరుద్ధముగా పని చేసినాడు. కనుక తక్షణమే వారిపై చర్యలు చేపట్టవలెను. ఎందుకనగా వారు జమాఅత్‌ను అపనిందకు గురి చేయుచున్నారని పలువురు వ్యక్తులు ఫిర్యాదులు చేస్తుంటారు. కాని ఇలా ఫిర్యాదు చేసేవారు అధికులు తమ ఫిర్యాదులలో తమ పేరు వ్రాయరు లేదా బూటకపు పేరు వ్రాసి, తప్పుడు చిరునామాలు వ్రాస్తారు. ఇటువంటి వ్యక్తుల ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విధితమే. చేపట్టరాదు కూడ. కొంత కాలము గడిచిన తరువాత నేను వ్రాసి యుంటిని. ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదు. చర్యలు చేపట్టనిచో ఘోరం జరిగి పోవునని మరల వ్రాస్తారు. పేరు వెల్లడించకుండా ఫిర్యాదులు చేసే ఈ అలవాటు పాకిస్థాన్, భారతదేశము ప్రజలలో ఎక్కువ గలదు. ఇదేదో కొత్త విషయము కాదు. ప్రతి కాలములో ఇటువంటి వ్యక్తులుండిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు కాలములో కూడ, మూడవ ఖిలాఫత్‌లో కూడ నాలుగవ ఖిలాఫత్‌లో కూడ ఇలా పేరు వెల్లడించకుండా ఫిర్యాదులు చేసేవారుండిరి. ఇటువంటి ఫిర్యాదుపై హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక సారి ఖుత్బా ఇచ్చిరి. ఇటువంటి వ్యక్తుల నోరు మూయించడానికి ఇది చాలా ఉత్తమ, స్పష్టమైన ఖుత్బా అయినందున ఈ ఖుత్బా నుండి లబ్ది పొందుచు కొన్ని విషయములను తెలుపుటకు నేడు నేను ఆలోచించినాను.

పేరు వెల్లడించకుండా లేదా బూటకపు పేరు వ్రాసే వారు ఇది దాంబికము లేదా వారు అసత్యులని గుర్తుంచుకోవలెను. వారిలో ధైర్యము, సత్యము యున్నచో వారు దేనిని లెక్క చేయకపోయేవారు. మేము ప్రాణము, ధనము, సమయము, గౌరవమును త్యాగము చేయుటకు అనుక్షణం సిద్ధముగా యున్నామని ప్రతిజ్ఞ చేస్తారు. కానిక్కడ జమాఅత్ పేరు ప్రతిష్టల విషయము వచ్చినప్పుడు తమ పేరు ప్రతిష్టలకు నష్టము వాటిల్లకూడదని తమ పేరును దాస్తారు. ఆరంభములో పిరికితనం ప్రదర్శించిన వ్యక్తుల ఇతర విషయములు కూడ తప్పేనని స్పష్టమగును.

పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. మీకు ఏదేని వార్త అందినచో దానిని పరిశీలించుము. అందించిన వాని మాట విని వెంటనే పరిశీలన ప్రారంభించరాదను విషయము ప్రతి వివేకికి తెలుసు. అందించిన వ్యక్తి స్వయముగా ఎలా యున్నాడను విషయము మొదట చూడబడును. అందించిన వ్యక్తి గురించి మొదట పరిశీలన జరుగును. అతడు పాపములన్నిటి నుండి దూరమున్నాడా? స్వయముగా అతడు ఏదేని పాపములో మునిగియున్నాడా? విశ్వాసములో బలహీనత యున్నదా? స్వయముగా విశ్వాసములో బలహీనంగా యుండి ఫలానా అటుల ఫలానా ఇటుల అని నిందారోపణ చేయుచున్నాడా? పరిశీలన చేయకంటే ముందే ఫిర్యాదు చేసిన వ్యక్తి ఎలా యున్నాడు, విశ్వాసియేనా, అవిశ్వాసుడా ? అని చూడబడును. ఫిర్యాదు చేసిన వ్యక్తి ఎవరో తెలియనప్పుడు అతడు ఏ కోవకు చెందినవాడో తెలియనే తెలియదు. జమాఅత్ ప్రయోజనాలకు నష్టము కలిగించే ఏదేని విషయము ఫిర్యాదుదారుడు వ్రాసినచో తమ వంతుగా పరిశీలన చేయించబడును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు

తఆలా అన్‌హు ఇట్లనిరి. ఖుర్‌ఆన్ బోధన ఇట్లు గలదు. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు నుడివెను. إِن جَآءَكُمْ فَاسِقٌۢ بِنَبَإٍ فَتَبَيَّنُوٓا۟ అనగా మీ వద్దకు ఒక అవిధేయుడు ఫిర్యాదు తీసుకొని వచ్చి మరొకరి గురించి చెడు విషయము చెప్పిననచో పరిశీలన చేయించుము. అనంతరం చర్యలు చేపట్టుము. కాని ఫిర్యాదు చేసేవారు తన పేరు వ్రాయకుండా ఒకటి స్వయముగా పాపిస్టులగుదురు. వారు వ్రాసిన విధముగానే వారి మాటను ఆమోదించాలని, ఎవరి గురించి ఫిర్యాదు చేసినారో అతనికి వ్యతిరేకంగా తక్షణమే శిక్ష వినిపించాలని కూడ పట్టుబట్టుతారు. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. ఫాసిఖ్ అనగా పాపిస్టుడు మాత్రమే కాదు. నిస్సందేహముగా అరబ్బీలో పాపిస్టున్ని ఫాసిఖ్ అని అంటారు. కాని నిఘంటువు ప్రకారము ఫాసిఖ్ అనగా స్వభావములో తొందరపాటు యుండడం, ప్రతి విషయముపై జగడమాడడం గలదు. ఫిస్ఖ్ అనగా అల్ప విధేయత కూడ గలదు. విధేయతను వీడిన వ్యక్తి కూడ ఫాసిఖే. ఫాసిఖ్ అనగా సహాయము చేయనివాడు కూడ. ప్రజల చిన్న చిన్న తప్పిదములను భూతద్దంలో చూపేవాడు కూడ ఫాసిఖే. క్షమించే ఆస్కారమే లేదు ఫలానాకు కఠిన శిక్ష పడాలనే వాడు కూడ ఫాసిఖే. కఠిన స్వభావికున్ని కూడ ఫాసిఖ్ అంటారు. చాలా కాలము నుండి అహ్మదీగా యున్న ఒక అహ్మదీ మిత్రుని గురించి హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. వారి వినమ్రతలో అనుమానము లేనే లేదు. కాని చిన్న విషయములో పెద్ద నిర్ణయము చేసే అలవాటుండెను. చిన్న చిన్న విషయములను తీసుకొని అవిశ్వాస తీర్మానము చేసే అలవాటు వారికుండెను. ఒక విషయమును తీసుకొని అవిశ్వాస తీర్మానము చేసేవారు. వినమ్రులైనను హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ ఈ సామెత ఇచ్చినారు. పేరును దాచిన వ్యక్తి స్వయముగా విశ్వాసములో బలహీనంగా యుండి ఇతరులపై తీర్మానాలు చేయువాడు ఈ అర్థములన్నిటి దృష్ట్యా ఫాసిఖ్‌గా తేలును.

పేరు వ్రాయకుండా, తమ పరిచయం చేయకుండానే ఫిర్యాదు చేసేవారందరు ఇది ఖుర్‌ఆన్ ఆదేశమునకు విరుద్ధమని గుర్తుంచుకోవలెను. ఫిర్యాదు చేసిన వ్యక్తి గురించి మొదట పరిశీలన చేయాలని ఖుర్‌ఆన్ ఆదేశము గలదు. పరిశీలన చేయకుండానే ఫిర్యాదు చేసిన వ్యక్తి మాటపై మాత్రమే చర్యలు చేపట్టినచో జమాఅత్ ప్రగతి వైపు కాక క్షీణత వైపు వెల్లడం మొదలగును. వర్తమాన ఖలీఫా లేదా జమాఅత్ పాలన గురించి పరిశీలన జరగదు. చెప్పిన ప్రతి మాటను పట్టుకొని పాటించినచో ఇది కూడ ప్రగతి వైపు తీసుకెళ్లదు. ప్రతి ఒక్కరు నిలబడి నా ఇష్టము ప్రకారము నిర్ణయములు తీసుకోవాలని అనును. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. ఫిర్యాదు చేసిన వ్యక్తి చాలా జాగ్రత్తపడే వ్యక్తి, నిజాయితిపరుడు, వినమ్రుడు అని మాకు తెలిసినా అతడు చేసిన ఫిర్యాదు గురించి అన్ని తెలిసినా పరిశీలన చేయబడును. వారిట్లనిరి. ఒక సారి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదివించు చుండిరి. నమాజ్‌లో ఏదో పొరపాటు జరిగినది. వెనుక యున్నవారిలో హ్రజత్ అలీ రజియల్లాహు అన్‌హు కూడ యుండిరి. వారు సవరించినారు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును ఇష్టపడలేదు. సవరించమని నీకెవరు చెప్పినారని వారితో అనిరి. ఈ అసంతృప్తికి ఒక కారణం నీ కర్తవ్యములో పెద్ద పెద్ద పనులున్నవి. ఈ చిన్న చిన్న విషయములను ఇతరులకు వదిలిపెట్టమని వారి ఉద్దేశము కావచ్చును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో పఠనము నేర్చుకునే పఠకుల కార్యిమిది. ఈ పనిని నీవు వారికి వదలమని కూడ దీని భావము కావచ్చును. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్‌నకు పేరు వెల్లడించకుండా ఫిర్యాదు చేసేవ్యక్తి గురించి వారిట్లనిరి. ఫిర్యాదు చేసే వ్యక్తి గొప్పవాడైనచో నీవు ఈ విషయములను ఇతరులకు వీడి, తమ అసలు కార్యముల వైపు శ్రద్ధ చూపమని నేను అనవచ్చును. వ్రాసేవాడు తన పేరు వెల్లడించనందున అతని స్థాయి, అంతస్తు తెలియక అతనికి నచ్చచెప్పలేము. రెండవ విషయమేమనగా ఒక వైపు అతడు ప్రజలు పవిత్ర ఖుర్‌ఆన్‌నకు విరుద్ధముగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బోధనకు విరుద్ధముగా పని చేయుచున్నారని వారి గురించి ఫిర్యాదు చేస్తున్నాడు. కాని రెండవ వైపు ఫిర్యాదునకు అవసరమున్న సాక్ష్యపు నియమములను అతడు ఉల్లఘించుచున్నాడు. అధికులు ఇలాగే చేస్తారు. ఈ నియమములను ఉల్లఘించి నాకు కూడ వ్రాస్తారు. పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశములను, సున్నత్‌ను పాటించుటయే అసలు విషయము. స్పష్టముగా మాట్లాడాలని, అందుకు సాక్ష్యములను చూపాలని, తద్వారా పరిశీలన జరపవచ్చునని పవిత్ర ఖుర్‌ఆన్ సూచించుచున్నది. పేరే చెప్పనప్పుడు పరిశీలన ఎలా జరుగును. ఇది పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశమునకు పూర్తిగా విరుద్ధమే. కనుక ఫిర్యాదు చేయువాడు స్వయముగా పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశమును వీడుచున్నాడు. పవిత్ర ఖుర్‌ఆన్ బోధన, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను పాటించుటయే పుణ్యము. ఈ విషయమును

సదా గుర్తుంచుకోవలెను. ఆసక్తి పరంగా లేదా సమాజ ప్రభావము వలన ఒక విషయము చెడుగా కనిపించవచ్చును. కాని పవిత్ర ఖుర్ఆన్ బోధన లేదా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ప్రకారము సరియైన విషయము సక్రమమగును. ఇందులో ఎలాంటి లోపము లేదు. దీని వివరణలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి తెలిపినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సారి హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్‌తో కలిసి స్టేషన్‌లో నడుచుచుండిరి. ఆ రోజులలో ముసుగు భావమును కఠినముగా పరిగణించేవారు. ఆ కాలములో గట్టిగా ముసుగు ధరించేవారు. స్త్రీలు పల్లకిలలో స్టేషన్‌కు వచ్చేవారు. కుడి ఎడమ చద్దర్లు వేలాడదీసేవారు. డబ్బాలలో కూర్చున్న తరువాత ఎవరు స్త్రీలను చూడకూడదని కిటికీలు మూసివేసేవారు. ఈ ముసుగు బాధ కలిగించేదని వారనిరి. ఇస్లాం బోధనకు విరుద్ధమైనది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లాం బోధనను పాటించేవారు. హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ ముసుగు ధరించి, విహారానికి వెళ్లేవారు. ఆ రోజు కూడ హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ ముసుగు ధరించి యుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వారి వెంట ప్లాట్ ఫారమ్ మీద నడుచుచుండిరి. మౌల్వీ అబ్దుల్ కరీం గారు, హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ గారు కూడ అక్కడే యుండిరి. మౌల్వీ అబ్దుల్ కరీం గారి స్వభావములో వేగముండెను. ఇది తప్పు జరుగుచున్నదని వారు భావించిరి. స్వయముగా అనుటకు సాహసము చేయలేక పోయిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ దగ్గరికి వెళ్లి మౌల్వీ గారు! ఇదేమి జరుగుచున్నది. మిర్జా గారు ప్లాట్ ఫారమ్ మీద తన భార్యను వెంట తీసుకొని తిరుగుచుండిరని రేపు పత్రికలలో ఆందోళన జరుగును. మీరు వెళ్లి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు నచ్చ చెప్పండని అనిరి. ఇందులో తప్పేముంది. నాకు మాత్రం ఇందులో ఎలాంటి తప్పు కనిపించడం లేదు. మీకు తప్పుగా అనిపించినచో మీరే వెళ్లి చెప్పండని వారనిరి. కనుక మౌల్వీ అబ్దుల్ కరీం గారు స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దగ్గరికి వెళ్లిరి. వారు నడుచుకుంటూ చాలా దూరము వరకు పోయియుండిరి. తిరిగి వచ్చేటప్పుడు మెడలు వంచుకొని యుండిరి. ఏ సమాధానము లభించినదో తెలుసుకోవాలని నాకు ఆసక్తి కలిగినది. కనుక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఏమాన్నరని నేను అడిగినానని హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజి. అనిరి. మౌల్వీ గారిట్లనిరి. మీరు ఇదేమి చేయుచున్నారు. ప్రజలు ఏమంటారని నేనన్నప్పుడు వారిట్లనిరి. తుదకు ఏమంటారు. మిర్జా తన భార్యతో ఇలా తిరుగుచుండెనని అందురు. మౌల్వీ గారు నోరు మూసుకొని తిరిగి వచ్చిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ భార్యలతో తిరుగుటలో తప్పుగా భావించేవారు కాదు. ఇస్లాం అనుమతించిన విషయములో లోపమేముండును.

ఒకరు ఇతరునిపై విమర్శ చేయుటననగా అతని దృష్టిలో ఆ వ్యక్తి ఇస్లాం బోధనను పాటించడం లేదు. కాని ఫిర్యాదుదారుని గురించి వారు రజి. ఇట్లనిరి. అతడు తన ఉత్తరములో ఫలానా చిన్న స్థాయి గలవాడు, ఫలానా నీచుడు. అతనికి మీరు ఫలానా పదవి ఇచ్చినారు. ఇస్లాం శాసనము సాక్షులను కోరిన విషయము గురించి కూడ ఆరోపణలు చేస్తూ వ్రాసెను. ఇప్పుడు గమనిచండి. ఫిర్యాదు చేయువాని స్థాయి ఎలాంటిది. మొదటి విషయమేమనగా అతడు తన పేరు వెల్లడించలేదు. అనివార్యమైన సాక్ష్యములను చూపలేదు. శాసన నియమములను నేను గాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గాని విస్మరించలేరు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా శాసన నియమములకు లోబడి యుండక తప్ప లేదు. వాసనము శిక్షించేటువంటి విమర్శలు కూడ అతడు చేసినాడు. వీటి కొరకు సాక్షుల పద్ధతిని శాసనము విధించెను. ఆ పద్ధతిని పాటించుట అనివార్యము. ఫలానా వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్ ఆదేశమును ఉల్లఘించినందున అతన్ని శిక్షించండి. కాని నన్నేమి అనవద్దు అని అనడం సరికాదు.

విమర్శించేవారు సక్రమ లేదా అక్రమంగా విమర్శింతురు. కాని విమర్శించే పద్ధతి నేరపూరితమైనది. ఈ విధముగా అతనికి శిక్ష ఇప్పించుచు తానే శిక్షకు గురగును. నేరస్తున్ని ఎవరు పట్టుకోవడం లేదు, సూచించిన వ్యక్తినే శిక్షిస్తారని అల్లరి చేస్తారు. శిక్షించేవారు ఏమి చేయగలరు. వారు శాసనమునకు బానిసలు. పవిత్ర ఖుర్ఆన్ అధికారమును స్థాపించదలచినచో మొదట తమపై అల్లాహ్ తఆలా అధికారమును స్థాపించుకొనుము. ఇతరులపై అల్లాహ్ తఆలా అధికారము నడవవలెను, కాని నా పై అల్లాహ్ తఆలా అధికారము నడవకూడదని భావించడం సరికాదు. ఫిర్యాదుదారులతో 'అయాజ్ ఖద్రె ఖుద్ బషనాస్' అనగా ఓ అయాజ్ మొదట మీ స్థాయి, అంతస్తులను గుర్తించుకొనుమని నేను చెప్పదలచినాను. పేరు చెప్పలేని వారు ఇతరుల స్థాయి ఏమి లేదని విమర్శించుచుతారు. వాస్తవానికి

ఆరోపించు వారే స్థాయి రహితులు. మేము అల్లాహ్ తఆలా ఆదేశమును పాటించుతాము. అల్లాహ్ తఆలాయే మా పోషకుడు, ప్రతి ఒక్కరి పోషకుడు. ఆహారము అతనే నొసంగును, పోషించును. మనము ప్రతిది అల్లాహ్ తఆలాతో పొందుచున్నప్పుడు ఆరోపించువారి మాటలను కాక మనము అల్లాహ్ తఆలా మాటను నమ్ముతాము. ఇతరులకు శాసనము ప్రకారము శిక్షి విధించాలని ఈ ఫిర్యాదుదారులు అంటారు. కాని తమను తాము శాసన ఆదేశముల నుండి స్వతంత్రులుగా, నిర్దోషులుగా భావిస్తారు. తమకు తామే న్యాయమూర్తులగుతారు. విషయము బయటికి వచ్చినప్పుడు ఇటువంటి వారికి కూడ శాసనము మేరకు శిక్ష విధించబడును.

కొన్ని విషయములలో సాక్షులు అవసరముండును. సాక్షులను ప్రవేశపెట్టనిచో ఆ విషయమునకు ఎలాంటి ప్రాముఖ్యత యుండదు. శాసనము, పవిత్ర ఖుర్ఆన్ ప్రకారము తీర్మానము చేయబడును. అతడు అసత్య ప్రమాణము చేసి తనను తాను తప్పించుకున్నాడని కొందరందురు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సారి ఇటువంటి సమస్య వచ్చినప్పుడు ఇద్దరు జగడమారువారు వచ్చిరి. అప్పుడు వారిట్లనిరి. అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు ఒక వ్యక్తి ప్రమాణము చేయును. ఇతడు అసత్యుడు, ఇతడు 100 ప్రమాణములు కూడ చేయునని రెండవ వ్యక్తి అనెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు తీర్మానము చేయుదును. ఇతడు అసత్య ప్రమాణము చేసినచో ఇతని సమస్య అల్లాహ్ తఆలాతో ఏర్పడును. అతడు స్వయముగా అతన్ని శిక్షించును.

కనుక ఒకరు ఫిర్యాదు చేయగానే అతను తెలిపిన సూత్రము ప్రకారము తీర్మానము జరగదు. ఫిర్యాదు అందినచో అల్లాహ్ తఆలా చెప్పిన పద్ధతిలో తీర్మానము చేయబడును. ఇద్దరు సాక్షులు అవసరమున్న చోట ఇద్దరు సాక్షులను ప్రవేశపెట్టవలెను. నలుగురు సాక్షులు అవసరమున్న చోట నలుగురు సాక్షులు ప్రవేశపెట్టవలెను. దాని ప్రకారమే పరిశోధన జరుగును, తీర్మానము చేయబడును. అల్లాహ్ తఆలా ఆదేశము మేరకే తమ సమస్యలు, తీర్మానములు చేయుటలోనే మన సఫలము గలదు. మనము మన స్వంత కోరికలు, ప్రాధాన్యతలను పునాదిగా చేసుకొని వ్యవస్థను విధి లేకుండా చేయడం లేదా వర్తమాన ఖలీఫాలను బలవంతము చేసి తీర్మానించాలని భావించడం సరికాదు. సరియైనదిగా భావించినచో అన్ని సాక్ష్యములతో సహా ఫిర్యాదు చేయు వివేకము ఫిర్యాదుదారులకు అల్లాహ్ తఆలా ప్రసాదించుగాక! వాస్తవముగానే జమాఅత్ వ్యవస్థలో నష్టము జరుగుచున్నదని భావించినచో ధైర్యముతో ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవలెను. అనంతరం ప్రతి విషయమును ఎదురించవలెను. అన్ని విధాలా న్యాయబద్ధంగా అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు సున్నత్ ప్రకారము నిర్ణయము తీసుకొనుటకు వర్తమాన ఖలీఫా ద్వారా నిర్ణయము తీసుకొనుటకు నియమించబడిన వారందరిని, వ్యవస్థను అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూర్ గౌ॥ షేఖ్ సాజిద్ మహ్మూద్ తండ్రి గౌ॥ షేఖ్ మజీద్ అహ్మద్ గారు 27 నవంబర్ 2016 తేదీన కరాచిలో అమరులైనారని తెలిపి, వారి సద్గుణములను వివరించినారు.

గౌ॥ షేఖ్ అబ్దుల్ ఖదీర్ తండ్రి షేఖ్ అబ్దుల్ కరీం దర్వేష్ ఖాదియాన్ గారు 26 నవంబర్ 2016 తేదీన ఖాదియాన్‌లో 92 సం॥ల వయసులో మృతి చెందినారని తెలిపి, వారి సద్గుణములను వివరించినారు.

తన్వీర్ అహ్మద్ లోన్ నాసిరాబాద్ కశ్మీర్ కూడ 25 నవంబర్ 2016 తేదీన అమరులైనారని తెలిపి, వారి సద్గుణములను వివరించినారు.

☆☆☆

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................